


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


ఆదివారం 23 జూన్ 2024 పేజీలు 8


# మాదవ ద్రవ్యాల నియంత్రణకు
# కట్టుదిట్టమైన చర్యలు

- మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు.
- మాదక ద్రవ్యాల వల్ల కలుగు నష్టాలపై అవగాహన కల్పించాలి.
- గంజాయి సాగు, రవాణా జరగకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయాలి
- మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన

## జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లాలో మాదక ద్రవ్యాలు నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం ఐ సి సి సముదాయము జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశమందిరంలో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై పోలీస్ శాఖ ,ఆబ్కారీ శాఖ తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్ పి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబంలో మన తల్లి దండ్రులు, మన కుటుంబీకులు పొందే దుఃఖం వివరిస్తూ చెడు అలవాట్లకు మొదటి నుంచి దూరంగా ఉండేలా విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు . నేటి యువత రేపటి భావి భారత పౌరులని, వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని సూచించారు.జిల్లా లో డ్రగ్స్ తో పాటు, గుట్కా, గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా చేయాలనీ అన్నారు ,చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో గంజాయి సాగు, రవాణా జరగకుండా కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యాలయాలకు దూరంలో మద్యం షాపులు ఉండాలని, బెల్ట్ షాపులపై కంప్లైంట్ వస్తె మూసి వేయించి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, స్కూల్ కు దగ్గర ఉన్న కిరాణా, పాన్ షాపులను తనిఖీ చేయాలని, అక్కడ సిగరెట్, పొగాకు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో మాదక ద్రవ్యాల వాడకం ఉన్న పిల్లలను బాధితులుగా పరిగణించి వారికి అవసరమైన కౌన్సిలింగ్ అందించాలని, దీని కోసం జిల్లాలో అందుబాటులో ఉన్న సైకాలాజిస్ట్ సేవలను విస్తృతంగా వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న విద్యా సంస్థల్లో విద్యార్థుల అలవాట్లను కళాశాలల యాజమాన్యం పరిశీలించాలని, మాదక ద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాలను వివరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో అవసరమైన ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలను పోలీస్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేయాలని, మాదక ద్రవ్యాల నియంత్రణ చట్టం, జువైనల్ యాక్ట్ గురించి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి సంజీవరావు జిల్లా ప్రొహిబిషన్ - ఎక్సైజ్ శాఖ అధికారి నవీన్ చంద్ర జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గాయత్రీదేవి , మహిళా శిశు సంక్షేమాధి కారిణీ వసంతకుమారి ,జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు , పోలీస్ అధికారులు, ప్రభుత్వ ,ప్రయివేటు కళాశాలల ప్రిన్సపల్స్ కలెక్టరేట్ సి సెక్షన్ పర్యవేక్షకులు ఆనంద్ రావు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# మిషన్ భగీరథ
## ఇంటింటా సర్వే 97%పూర్తి

- రాబోవు రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో సర్వే పూర్తి చేయాలి
- క్షేత్రస్థాయిలో సర్వే విధానాన్ని ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేయాలి
- మిషన్ భగీరథ ఇంటింటా సర్వే పై
- ఎంపీడీవోలు ,ఎం.పీ ఓ మిషన్ భగీరథ అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించిన కలెక్టర్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లాలోని మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ లపై ఇంటింటి సర్వేలో వేగం పెంచి సకాలంలో పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.

శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మెదక్ జిల్లా మిషన్ భగీరథ. నల్లా కనెక్షన్ల పై ఇంటింటా సర్వే నిర్వహణ తీరును సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్న మిషన్ భగీరథ నల్లాల సర్వే మండలాల వారిగా ప్రణాళిక బద్ధంగా ఈ సర్వే అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ తాగునీరు ప్రతి ఇంటికి అందాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఆదేశాలు కలవని. తాగు సరఫరా లేని ఆవాసాలు, ప్రాంతాలు, ఎద్దడి ఉన్న గ్రామాలను గుర్తించి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటి సర్వేను ప్రారంభించిందని దీన్ని క్షేత్రస్థాయిలో నిర్దేశిత గడువు తేదీలోగా పూర్తిచేసే దిశగా బాధ్యతగా పనిచేయాలన్నారు.ఈ గూగుల్ మీట్ లో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య,సంబంధిత ఎంపీడీవోలు,ఎంపిఓలు,మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.



# కాటేస్తున్న కాలుష్యం..!

- పరిశ్రమ వ్యర్థాలతో భూగర్భ జలాలు కలుషితం
- విచ్చలవిడిగా రసాయన వ్యర్థ జలాలు విడుదల
- కాలుష్యంపై పోరాటానికి సిద్ధమైన కాజీపల్లి గ్రామం
- విషంగా మారుతున్న భూగర్భ జలాలు

వివరాలు 5లో



## క్రిమినల్ కేసు సాకుతో ప్రమోషన్‌ను అడ్డుకోవద్దు

- జిల్లా విద్యాధికారి ఆర్. రోహిణిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి
- ఎస్ జి టి టీచర్, వికలాంగుడు బుర శ్రీనివాస్ విజ్ఞప్తి



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : విద్యాశాఖలో తనకు దక్కాల్సిన స్కూల్ అసిస్టెంట్ పదోన్నతిని క్రిమినల్ కేసుతో ముడిపెట్టి అన్యాయం చేయొద్దని సెకండరీ గ్రేడ్ టీచర్ బూర శ్రీనివాస్ ఆవేదన చెందారు. దీనికి కారణమైన హైదరాబాదు జిల్లా విద్యాధికారి ఆర్ రోహిణి పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం హైదర్గూడా, ఎన్ఎస్-ఎస్ భవనంలో విలేకరులతో మాట్లాడారు. లాలాపేట గడి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్గా పని చేస్తున్నప్పుడు తనపై అకారణంగా పోస్కో కేసు నమోదయిందని తెలిపారు. దీనిని సాకుగా చూ పుతూ సీనియారిటీ ప్రకారం పి హెచ్ సి కోటాలో ఇంగ్లీష్ సబ్జెక్ట్ లో మొదటి స్థానం, బయోలాజికల్ సైన్స్ తెలుగులో నాలుగో స్థానంలో ఉన్న తనకు పదోన్నతి దక్కకుండా విద్యాశాఖ అధికారి అడ్డుకున్నారని తెలిపారు. క్రిమినల్ కేసులు ఉన్న.. పదోన్నతులకి అడ్డం కాదంటూ గతంలో కోర్టులు తీర్పు ఇచ్చిన విషయాన్ని విద్యాశాఖ పరిగణలోకి తీసుకోకపోవడం శోచనీయమన్నారు. నిబంధనలు, చట్ట ప్రకారం తనకు దక్కాల్సిన స్కూల్ అసిస్టెంట్ పదోన్నతి పై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ,స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ దేవసేన, ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం లు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కోర్టు తీర్పులు, చట్టాలను ఉల్లంఘిస్తూ తన పదోన్నతికి అడ్డుపడుతున్న జిల్లా విద్యాధికారి రోహిణి పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని బూర శ్రీనివాస్ వేడుకున్నారు.

## రైతు బాంధవుడుగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారు

- ప్రభుత్వ నిర్ణయంతో 46 వేల మంది రైతులకు లబ్ది
- టెస్కాబ్ వైస్ చైర్మన్, రంగారెడ్డి డిసిసిబి చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య వెల్లడి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని టెస్కాబ్ వైస్ చైర్మన్, రంగారెడ్డి డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య తెలిపారు. ఈ నిర్ణయం చారిత్రాత్మకమని, సాహసోపేతమని చెప్పారు. ఈ నిర్ణయం ద్వారా మాట తప్పని, మడమ తిప్పని నాయకుడిగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచి పోతారని అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో సహకార బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన సుమారు 46 వేల మంది రైతులకు లబ్ది చేకూరుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని రైతుల సమస్యలను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తూ... అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ, తీవ్ర ఆర్థిక భారం పడుతున్నప్పటికీ లెక్క చేయకుండా ఒకేసారి రూ. 31 వేల కోట్ల రూపాయలు చెల్లించేందుకు పూనుకోవడం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించే అంశమని సంతోషం వ్యక్తం చేశారు. మాటల ప్రభుత్వంగా కాకుండా, చేతల ప్రభుత్వంగా మరోసారి స్పష్టమైందని తెలియచేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతుందన్నారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన అన్నీ హామీలను అమలు చేస్తూ... ప్రజా పాలన అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని కొనియాడారు.

## 'శ్రీకారం' కవిత్వం ఆవిష్కరణ, కళారత్న పురస్కారాలు ప్రదానం...



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : శ్రీసర్వజన సేవా ట్రస్టు పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యలో రవీంద్రభారతిలో చీదరాల చెన్నయ్య రచించిన ' శ్రీకారం' కవితాసంపుటి ఆవిష్కరణసభ జరిగింది. ఈ సందర్భంగా కవిసమ్మేళనం నిర్వహించారు. వివిధ రంగాల్లో ప్రతిభావంతులకు కళారత్న పురస్కారాలను ప్రదానం చేసారు.ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, పద్మశ్రీకొలకలూరి ఇనాక్, డా.ఎస్పీ భారతి,కోలేటి దామోదర్ గుప్తా, రాధాకుసుమ, దైవజ్ఞశర్మలు అతిథులుగా హాజరయ్యారు.శ్రీకారం కవిని అభినందించారు. కవులను ,సన్మాన గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు.కే.మురళీమోహన్ రాజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

## ఎనర్జీ మొబిలిటీ 'గ్రేట్ ప్లేస్ టు వర్క్' అవార్డును గెలుచుకున్న అమర రాజా



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఎనర్జీ %డ% మొబిలిటీ రంగంలో సమగ్ర సొల్యూషన్స్ ప్రొవైడర్ అయిన అమర రాజా ఎనర్జీ %డ% మొబిలిటీ లిమిటెడ్ , పని చేయడానికి ఉత్తమమైన కంపెనీగా సర్టిఫికేట్ పొందడం పట్ల ప్రతిష్టాత్మకమైన గుర్తింపు లభించిందని ప్రకటించడం ఆనందంగా ఉంది. 2024. 'ది గ్రేట్ ప్లేస్ టు వర్క్' ఇన్‌స్టిట్యూట్ నిర్వహించిన అధ్యయనం ప్రకారం, భారతదేశంలో పని చేయడానికి ప్రసిద్ధి చెందిన ఉత్తమ కంపెనీల జాబితాలో (2024) కంపెనీ 68 ఆకట్టుకునే ర్యాంకింగ్‌ను సాధించింది. కంపెనీ ఆటో, ఆటో కాంపోనెంట్స్ పరిశ్రమలో అత్యుత్తమ వర్క్‌ప్లేస్‌లో కూడా ఉంది. 'గ్రేట్ ప్లేస్ టు వర్క్' ఇన్‌స్టిట్యూట్ ప్రపంచవ్యాప్తంగా వర్క్‌ప్లేస్ కల్చర్‌పై అథారిటీగా గుర్తింపు పొందింది. ఈ విశిష్ట సంస్థ తమ ఉద్యోగులకు సానుకూల పని వాతావరణాన్ని అందించడంలో రాణిస్తున్న సంస్థలను గుర్తిస్తుంది. ప్రతి సంవత్సరం, అనేక కంపెనీలు వారి సమగ్ర అధ్యయనంలో పాల్గొంటాయి. ప్రతి వ్యక్తి వారి శ్రేయస్సును నిర్ధారిస్తూ, వారి పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడానికి శక్తినిచ్చే, శక్తినిచ్చే మరియు ప్రేరేపించే సంస్కృతిని అందించడానికి కంపెనీ ఎల్లప్పుడూ ప్రాధాన్యతనిస్తుంది. కంపెనీ అందుకున్న ధృవీకరణ మరియు ర్యాంకింగ్ ఉద్యోగులు నేర్చుకోవడానికి మరియు ఎదగడానికి అంతులేని అవకాశాలను సృష్టించేందుకు దాని తిరుగులేని నిబద్ధతకు నిదర్శనం.

## త్వరలో పాత్రికేయుల సేవలకు గుర్తింపుగా రామోజీరావు స్మారక అవార్డు

**తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు**



సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలుగు పత్రిక రంగంలో చెరగని ముద్ర వేసుకున్న అక్షర యోధుడు రామోజీరావు పేరిట పాత్రికేయులకు రామోజీరావు స్మారక అవార్డులను ప్రదానం చేయనునన్నట్లు విజయనగరం తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు. నిఖిల కలిశెట్టి విద్య, వైద్య ఛారిటబుల్ ట్రస్టు తరఫున ఏటా జాతీయ స్థాయిలో ఈ అవార్డులను అందజేస్తామన్నారు. సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడారు. రామోజీరావు పాత్రికేయ రంగంలో విలువలు పెంపొందించేందుకు ఎంతగానో కృషి చేశారన్నారు. ఆయన భౌతికంగా లేకపోయినప్పటికీ.. రామోజీరావు ఆశయాలు మాత్రం ఎల్లప్పుడూ మనతోనే ఉంటాయన్నారు. రామోజీ జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఆయన గొప్పతనాన్ని దేశ వ్యాప్తంగా వ్యాప్తిచేయాలనే ఉద్దేశంతో అవార్డుల ప్రదానోత్సవానికి శ్రీకారం చుట్టామన్నారు. సీనియర్ పాత్రికేయులతో కమిటీ ఏర్పాటు చేసి ఆంగ్ల, హిందీ భాషలతో పాటు దేశవ్యాప్తంగా ప్రాంతీయ భాషల్లో పనిచేస్తున్న ప్రముఖ పాత్రికేయులను గుర్తించి అవార్డులను అందజేస్తామన్నారు. రామోజీ స్మారక అవార్డుకు ఎంపికైన వారికి రూ. 20,000 నగదుతోపాటు మెంమెంటోను అందజేస్తామని తెలిపారు. ఏటా ఒక్కో రాష్ట్రంలో ఈ అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈనాడులో విలేకరిగా పనిచేయడంతో తనకు సమాజంలో మంచి గుర్తింపు లభించిందన్నారు. రామోజీరావు విగ్రహాన్ని త్వరలో విశాఖపట్నం, అమరావతిలో ఆవిష్కరించబోతున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో విగ్రహం ఏర్పాటు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశామన్నారు. కార్యక్రమంలో శ్రీకాకుళం భాజపా నాయకుడు సిరిపురపు తేజేశ్వరరావు, సురేశ్ చౌదరి, నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 'మహిళాపారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి' : బెల్లం మాధవి



ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్‌న్యూస్ : తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ ఉమెన్ వింగ్ ఛైర్మెన్ బెల్లం మాధవి సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ పై సీఎం దృష్టి పెట్టాలని, అభివృద్ధికి దోహదపడాలని కోరారు. మహిళా పారిశ్రామికవేత్తలకు తోడ్పాటు ఇవ్వాలని ఛైర్మెన్ బెల్లం మాధవి కోరారు.పారిశ్రామికాభివృద్ధికి బె ల్లం మాధవి పలు ప్రణాళికలను సీఎం తో ఈ సందర్భంగా చర్చించారు. తాను చేసిన, చేస్తున్న కృషిని ఆమె వివరించారు.

## 1340 కోట్ల విలువైన గుజరాత్ ఊర్జా వికాస్ నిగమ్ లిమిటెడ్

**యొక్క బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్ట్ కోసం జెన్సోల్ ఇంజనీరింగ్ లిమిటెడ్ విజయవంతమైన బిడ్డర్‌గా విజయం**

GENSOL ENGINEERING LIMITED

సోమాజిగూడ/మేజర్ న్యూస్: సోలార్ పవర్ ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ మరియు కన్‌స్ట్రక్షన్ (ఇపిసి) సేవలు మరియు ఎలక్ట్రిక్ మొబిలిటీ సెక్టార్‌లో అగ్రగామిగా ఉన్న జెన్సోల్ ఇంజనీరింగ్ లిమిటెడ్ 250 మెగావాట్లు/500 మెగావాట్ల స్వతంత్ర బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (బిఇఎస్ఎస్) ప్రాజెక్ట్ కోసం విజయవంతమైన బిడ్డర్‌గా గుజరాత్ ఊర్జా వికాస్ నిగమ్ లిమిటెడ్ నిలిచిందనీ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ గుజరాత్ రాష్ట్రంలోని డిస్కమ్‌లకు పీక్ మరియు ఆఫ్-పీక్ అవర్స్‌లో "ఆన్-డిమాండ్" ప్రాతిపదికన విద్యుత్‌ను సరఫరా చేస్తుంది, తద్వారా సౌర గంటల కంటే పునరుత్పాదక శక్తి లభ్యతను పొడిగిస్తుంది, శక్తి నిల్వ కొనుగోలు బాధ్యతలను నెరవేర్చడం మరియు గ్రిడ్ స్థితిస్థాపకతను పెంచుతుంది. ప్రాజెక్ట్ 250 ఎం.హెచ్/500 ఎం. డబ్లూ.హెచ్ శక్తిని రోజుకు రెండు ఛార్జ్/డిశ్చార్జ్ సైకిళ్లకు అందిస్తుంది. గుజరాత్ ఊర్జా వికాస్ నిగమ్ లిమిటెడ్ యొక్క అభీష్టానుసారం అదే నిబంధనలు మరియు షరతులతో రెండవ విడత 250 ఎండబ్ల్యూ/500 ఎం.డబ్ల్యు.హెచ్ అందించే గ్రీన్‌షూ ఎంపిక ఉందిభారతదేశంలో %దీజూూ% యొక్క భవిష్యత్తు మరియు ఈ రంగం వృద్ధిని ప్రోత్సహించడంలో జెన్సోల్ యొక్క కీలక పాత్ర గురించి తన ఆశావాదాన్ని వ్యక్తం చేస్తూ, %+వఅంశీశ్రీ% ఇంజనీరింగ్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అన్మోల్ సింగ్ జగ్గీ మాట్లాడుతూ "ఇది సంస్థ కి గర్వించదగిన క్షణం అన్నారు. గుజరాత్ ఊర్జా వికాస్ నిగమ్ లిమిటెడ్ ప్రాజెక్ట్ కోసం ఈ మైలురాయి పునరుత్పాదక ఇంధన రంగంలో జెన్సోల్ నైపుణ్యం మరియు విశ్వసనీయతను హైలైట్ చేయడమే కాకుండా మా భవిష్యత్ ప్రయత్నాలకు స్పష్టమైన దిశను నిర్దేశిస్తుంది. ఇది వినూత్న మరియు స్థిరమైన పరిష్కారాల ద్వారా భారతదేశం యొక్క శక్తి పరివర్తన లక్ష్యాలకు మద్దతు ఇవ్వడానికి జెన్సోల్ యొక్క నిబద్ధతకు అనుగుణంగా ఉంటుంది.

## నిధుల సమీకరణను పరిశీలించేందుకు

## జి ఆర్ మ్ ఓవర్సీస్ లిమిటెడ్ బోర్డు జూన్ 21న సమావేశం కానుంది

సోమాజిగూడ/మేజర్ న్యూస్: జి ఆర్ మ్ ఓవర్సీస్ లిమిటెడ్ , ప్రముఖ కన్స్యూమర్ స్టేపుల్స్ ఆర్గనైజేషన్, ప్రమోటర్/ప్రమోటర్‌కు చెందిన వ్యక్తికి సెక్యూరిటీల ప్రిఫరె న్షియల్ ఇష్యూ ద్వారా నిధులను సమీకరించే ప్రతిపాదనను పరిశీలించడానికి మరియు ఆమోదించడానికి తన బోర్డు 21 జూన్ 2024న సమా వేశమవుతుందని ప్రకటించింది. గ్రూప్/ప్రమోటర్ కాని గ్రూప్ కేటగిరీ, కంపెనీ షేర్‌హోల్డర్‌ల ఆమోదం మరియు అవసరమైన విధంగా నియంత్రణ/చట్టబద్ధమైన ఆమోదాలకు లోబడి ఉంటుందనీ ఆ ప్రకటన లో పేర్కొంది. 4,500 ఎం.టి ప్రీమియం బాస్మతి బియ్యాన్ని సరఫరా చేయడానికి ఒమన్ సుల్తానేట్ ఆఫ్ అగ్రికల్చరల్, ఫిషరీస్ వెల్త్ %డ% వాటర్ రిసోర్సెస్ మంత్రిత్వ శాఖ నుండి తన మొదటి ఆర్డర్‌ను అందుకున్నట్లు కంపెనీ ఇంతకుముందు తెలియజేసింది, దీని విలువ 465 మిలియన్లు. ప్రభుత్వం ప్రాంతంలోని సంస్థలు జి.అర్.ఎం ఓవర్సీస్‌కు 7,00,000 ఎం.టిం బాస్మతి రైస్ యొక్క మొత్తం పరిమాణంతో గణనీయమైన లక్ష్య మార్కెట్‌ను తెరుస్తుంది.

గత ఆర్థిక సంవత్సరం లో నుండి జరిగిన మొత్తం ఎగుమతుల్లో ది78% సింహభాగం కలిగి ఉన్న బాస్మతి రైస్‌ను ఎం. ఈ .ఎన్. ఏ ప్రాంతం అతిపెద్ద దిగుమతిదారుగా కలిగి ఉందనీ సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## కింగ్ కోరి జిల్లా సుపత్రిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : కింగ్ కోఠీ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని తెలంగాణ ప్రభుత్వము, ఆయుష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్ , ఆర్ ఎం ఓ డాక్టర్ సాధన, సీనియర్ ఆయుర్వేద డాక్టర్ శ్రీనివాసులు యోగా దినోత్సవంను ఉద్దేశించి మాట్లాడారు. యోగాతో ఆరోగ్యము పదిలమని అన్నారు. మానవ దినచర్యలో యోగాని ఒక భాగంగా చేర్చుకోవాలని పిలుపునిచ్చారు. యోగాసనాల సాధన తో శారీరక ,మానసిక ,ఆధ్యాత్మిక ఒత్తిడిలు దూరమవుతాయని తెలిపారు. తద్వారా రోగాలు రాకుండా జీవితకాల వ్యవధి పెరుగుతుందని వెల్లడించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలోని యోగ షెడ్లలో ఇతర వైద్యులు, స్టాఫ్ నర్సుతో కలిసి యోగాసనాలను ప్రదర్శించారు.

# పోలీస్ అధికారులు అందరు తమ ఆరోగ్యం పైన ప్రత్యేక దృష్టి పెట్టాలి

- పోలీస్ అధికారులు ఉల్లాసంగా,ఉత్సహంగా పనిచేయాలంటే ఫిట్‌గా ఉండాలి
- జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి



మాట్లాడుతున్న ఎస్పీ నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూన్22)ఃపోలీస్ అధికారులు అందరు తమ ఆరోగ్యం పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలిపారు.శ నివారం ఆయన వీక్లీ పరేడ్ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్ నందు వీక్లీ పరేడ్ ను పరిశీలించి, పోలీస్



పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ నారాయణ రెడ్డి

సిబ్బంది అధికారులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ముందుగా పరేడ్ కమాండర్ ఆర్ఐ అంజాత్ పాషా జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డికి గౌరవ వందనం చేసిన తర్వాత జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి పరేడ్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రతి ఒక్క పోలీస్ అధికారి తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు.ప్రతి రోజు వ్యాయామం కొరకు సమయం కేటాయించుకోవాలని, ఆరోగ్యమే మహాభాగ్యం కావున మనం ఆరోగ్యం గా ఉన్నపుడే మనం సక్రమంగా విధులు నిర్వహించవచ్చు మరియు మన కుటుంబాన్ని కూడా బాగా చూసుకోవచ్చునని తెలిపారు.పోలీస్ అధికారులు చురుకుగా, ఉల్లాసంగా, ఉత్సహంగా పని చేయాలంటే ఫిట్ గా ఉండటం చాలా ముఖ్యమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు,ఏఆర్ డీఎస్పీ వీరేష్, ఆర్ఐలు అంజాత్ పాషా, దేవిడ్ విజయ్ కుమార్,ఆర్ఎస్ఐ లు, వికారాబాద్ పోలీస్ స్టేషన్ పోలీస్ సిబ్బంది మరియు ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# రవీందర్ కుమార్ శర్మ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

- విద్యార్థి ప్రజా సంఘాల డిమాండ్



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జూన్ 22)ః తాండూర్ మండలం పరిధిలోని ఉదండాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న శరత్ అనే అబ్బాయిని బుడగక జంగం కులానికి చెందినందుకు బోనఫైడు, కులనీ, ఆదాయం, సర్టిఫికెట్ కోసం తీసుకుపోయినందుకు విద్యార్థి పేరు తొలగించినమని శరత్ అనే విద్యార్థిని తండ్రి రాములును కులం పరంగా అవమాన పరుస్తూ ప్రభుత్వ స్కూల్లో అడ్మిషన్ తీసుకోకుండా అవమానకరంగా మాట్లాడి నా ప్రధానోపాధ్యాయులు రవీందర్ కుమార్ శర్మ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలనీ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఒకవైపు బడిబాట కార్యక్రమం తో బడి బయట ఉన్న విద్యార్థులని బడిలో చేర్పించుకోవాలని కార్యక్రమాలు ప్రభుత్వం జిల్లా అధికారులు నిర్వహిస్తున్న సందర్భంగా విద్యార్థిని అడ్మిషన్ నుండి తొలగించి అవమానపరిచి తీవ్ర ఇబ్బందుల గురిచేసిన రవీందర్ కుమార్ శర్మ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాసంఘాల నాయకులు విద్యార్థి సంఘం నాయకులు దీపక్ కళ్యాణ్ పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరు అన్నదానం చేయడానికి ముందుకు రావాలి

- అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది
- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్ వెల్లడి



అన్నదానం చేస్తున్న విఠల్ నాయక్

తాండూరు,మేజర్‌న్యూస్(జూన్ 22):
ప్రతిఒక్కరు అన్నదానం తోపాటు సేవ కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలని తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్ పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని గన్గాపూర్ లో వెలసి ఉన్న శ్రీ దత్తాత్రేయ స్వామి వారి ఆలయంలో శనివారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రతిఒక్కరు అన్నదానం చేయడానికి ముందుకు రావాలని ఆయన అన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఆయన వెల్లడించారు. సేవ కార్యక్రమాలు చేయడానికి కూడా ప్రతిఒక్కరు ముందుకు రావాలని,అప్పుడే నిస్వార్థ సేవ కలిగి ఉంటుందని ఆయన అన్నారు. మనం ఇతరులకు మంచి చేస్తే మనకు దేవుడు మంచే కలిపిస్తాడని ఆయన పేర్కొన్నారు. ఆలయ పూజారులు విఠల్ నాయక్ కు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో విఠల్ నాయక్ మిత్రబృందం,తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

- పాంబండ గిరి ప్రదక్షిణలో భక్తులు



గిరిప్రదక్షిణ చేస్తున్న భక్తులు.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 22)ఃఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు. బండవెల్కిచర్ల గ్రామ శివారులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏకశిలా పర్వతంపై కోలువై ఉన్న శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి స్వాగత ద్వారం వద్ద ప్రత్యేక పూజలు చేసి నాలుగు కిలోమీటర్ల మేర కొండ చుట్టూ గిరి ప్రదక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఎంతో పురాతన చరిత్ర కలిగిన శ్రీరామచంద్రుడు స్వయంగా ప్రతిష్టించిన రామలింగేశ్వర స్వామి కొలువైన ఉన్న పాంబండకి ప్రదక్షిణ చేస్తే మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవా కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా జడ్జి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్22)ః జిల్లాలో నూతనంగా బాధ్యతలు తీసుకున్న జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి శనివారం జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ - సెషన్ జడ్జ్ సున్నం శ్రీనివాస్ రెడ్డిని పుష్ప గుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.



జడ్జికి బోకే అందజేస్తున్న ఎస్పీ నారాయణ రెడ్డి

# పాత కోల్కొందలో ధారుణ హత్య



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జూన్ 22)ః పాత కొల్కొంద గ్రామానికి చెందిన బండారి శ్రీనివాస్ ను హత్య చేసిన సంఘటన మోమిన్ పెట్ మండల పరిధిలో చోటుచేసుకుంది. శుక్రవారం మండల పరిధిలోని పాత కోల్ కుంద గ్రామానికి చెందిన బండారి రాజశేఖర్ తన పని ముగించుకొని ఇంటికి తిరిగి వెళ్లగా తన ఇంట్లో డబ్బులు తీసుకున్నాడనే అనుమానంతో బండారి శ్రీనివాస్‌తో గొడవపడ్డారు. గొడవ జరుగుతుండగా వారి యొక్క అన్నయ్య నర్సింలు గొడవ విడిపించాడు. మళ్లీ కొంత సమయం తర్వాత గొడవకుదిగి బండారు రాజశేఖర్ కర్రతో బండారు శ్రీనివాస్‌పై దాడి చేశాడు. దీంతో తలకు, చేతులకు, కాళ్లకు, శరీర ఇతర భాగాలపై భలంగా కొట్టడంతో తీవ్ర రక్త గాయాలయ్యాయి. మరుసటి రోజు తన పెద్దన్న నరసింహులు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బండారు శ్రీనివాస్ మరణించాడు. మృతుడి భార్య బండారి స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఆంజనేయులు, ఎస్ఐ అరవింద్ తెలిపారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

- విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి
- సైబేజ్ ఆశ సాఫ్ట్వేర్ కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ సురేష్



పూడూరు మేజర్ న్యూస్ (జూన్ 22)ః విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సైబేజ్ ఆశ సాఫ్ట్వేర్ కంపెనీ సీనియర్ సిఎస్ఆర్ ఎగ్జిక్యూటివ్ సురేష్ అన్నారు. శనివారం మండల పరిధిలోని సోమన్ గుర్తి,దేవనోని గూడ, కేరవెల్లి, సిరిగాయపల్లి తదితర గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలో 1- 5వ, తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు 250 బ్యాగ్స్ జామెట్రీ బాక్స్ వాటర్ బాటిల్స్ స్కెచ్ పెన్స్ పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదువుకొని అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు పాఠశాలలకు కావలసిన మౌలిక వసతుల కల్పనకు తమ కంపెనీ సిద్ధంగా ఉందన్నారు. మును ముందు పాఠశాలల అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తామని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ దేవేంద్ర, సత్య సాయిరాం, కార్తీక్, సాయి, రాజశేఖర్, శిల్కి, గుల్షన్, శక్తి, రశ్మిత, సంతోష్, సీతారామరెడ్డి, మాజీ సర్పంచ్ కలమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయ, రాకేష్, నరేందర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు- అండగా ఉంటా

- అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జన్నే నాగప్పను పరామర్శించిన ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జూన్ 22)ః తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నే నాగప్ప అనారోగ్యంతో గత వారం రోజుల క్రితం హైదరాబాదులోని శ్రీకర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న తాండూరు ఎమ్మెల్యే బుయాని మనోహర్ రెడ్డి శనివారం ఆస్పత్రికి వెళ్లి తాండూరు మండల పార్టీ అధ్యక్షులు జన్నే నాగప్ప ను పర్మర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ అధైర్య పడవద్దు నాగప్ప కు అన్ని విధాలుగా ఆదుకుంటామని మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి డాక్టర్లతో మాట్లాడారు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయక సహకారాలు అందిస్తాం పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఆయనతో పాటు కరణం పురుషోత్తం రావు ఉన్నారు.

# గౌరవెల్లి ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటర్ కెనాల్స్ ను త్వరితగతిన పూర్తి చేయాలి

## : రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణం 95% పూర్తయినందున గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా రైతులకు లబ్ధి చేకూర్చుటకు పంట పొలాలకు త్వరగా సాగునీరు సరఫరా చేసేందుకు అవసరమైన డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణాలకు అవసరమైన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.శనివారం రోజున సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరితో కలిసి గౌరవెల్లి ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటర్ కెనాల్స్ నిర్మాణం పై రెవెన్యూ ,ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు.అక్కన్నపేట మండలంలో 132 ఎకరాలు, హుస్నాబాద్ మండలంలో 235 ఎకరాలు మరియు కోహెడ మండలంలో 304 ఎకరాల భూమి సర్వే మరియు పెగ్ మార్కింగ్ ను జులై 10 లోగా పూర్తి చేయాలన్నారు. రెవిన్యూ మరియు ఇరిగేషన్ అధికారులు ఈ



పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మళ్లీ జూలై 11 న సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ 95% పూర్తయినందున మిగతా 5 శాతం పూర్తి కాకపోతే వర్షాకాలంలో డ్యాంకు ఇబ్బంది కలుగుతుందని మిగతా 5 శాతం పూర్తి చేసేందుకు అనుమతి కోసం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ను కోరాలని అధికారులకు సూచించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఇరిగేషన్ శాఖ కింద 500కు పైగా చెరువులు ఉన్నాయని, గౌరవెల్లి ప్రాజెక్టు రైట్ కెనాల్ 47 కిలోమీటర్లు మరియు లెఫ్ట్ మెయిన్ కెనాల్ 14 కిలోమీటర్ల ద్వారా



హుస్నాబాద్ నియోజకవర్గంలోని చెరువులకు సాగునీరు సరఫరా చేసేందుకు అవసరమైన పనులను మూడు కేటగిరీలుగా గుర్తించి పనులను చేపట్టాలని అన్నారు. మెయిన్ కెనాల్ లో నీరు వస్తే రైతులకు నమ్మకం పెరిగి డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ త్వరగా నిర్మాణం అయ్యేందుకు సహకరిస్తారని అన్నారు. కోహెడ సైడ్ వెళ్లే మెయిన్ కెనాల్ నిర్మాణంలో ఉన్న నాలుగు వరుసల జాతీయ రహదారిని క్రాస్ చేసే ప్రాంతాన్ని ముందస్తుగా నేషనల్ హైవే వారికి తెలియజేయాలని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు కింద కవర్ కాని హుస్నాబాద్ నియోజకవర్గంలోని గ్రామాలకు, దేవాదుల, రంగనాయకసాగర్ ల ద్వారా సాగునిరందించేందుకు ప్రణాళికలు వేయాలన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు ఏరియా పర్యాటకరంగ అభివృద్ధికి చాలా అనువైన ప్రాంతమని, గౌరవెల్లి ప్రాజెక్టు ఏరియాలో ప్రభుత్వ భూములను గుర్తించి నివేదిక అందజేయాలన్నారు. హుస్నాబాద్ ప్రాంతంనుండి ఇతర ప్రాంతాలకు సరఫరా చేసేలా మత్స్య సంపదను అభివృద్ధి పరిచేలా చెర్యలు తీసుకోవాలని జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీనివాసరెడ్డి, ఇరిగేషన్ ఇ ఎన్ సి కరీంనగర్ శంకర్, హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, సిద్దిపేట ఆర్డీవో సదానందం, హుస్నాబాద్ ఇరిగేషన్ డివిజన్ ఈఈ 3 ఈ రాములు, ఇఇ డివిజన్ 4 రమేష్, డిఇ లు, సంబంధిత మండలాల తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాలలో ధ్రువ పత్రాలల పరిశీలన



మేజర్ న్యూస్,నంగునూర్:- నంగునూరు మండలం రాజగోపాల్ పేట పాలిటెక్నిక్ కళాశాలలో ఇంజినీరింగ్ లో ప్రవేశాల కోసం శనివారం ధృవ పత్రాల పరిశీలన ప్రక్రియ ప్రారంభించినట్లు రాజగోపాల్ పేట ప్రిన్సిపాల్,కోఆర్డినేటర్ జి. సూర్యనారాయణ తెలిపారు.మొదటి రోజు 280 మంది హాజరయ్యారు.ఈ నెల 25వరకు సర్టిఫికెట్ ల పరిశీలన కొనసాగుతోందన్నారు.కౌన్సెలింగ్ హాజరయ్యే విద్యార్థులు కళాశాలలో చేరేందుకు ముందుగా ఆప్షన్లు పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నితిన్ పవార్, శ్రీనివాస్, రాజు, సంధ్యా రాణి, రాజమౌళి, శ్రీనివాస్ కవిత, జ్యోతి, స్వామి,బాలమణి తదితరులు పరిశీలించారు.

# కేంద్ర సహాయ మంత్రిని కలిసిన బీజేపీ శ్రేణులు



బెజ్జంకి,సూర్యన్యూస్: బండి సంజయ్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా కరీంనగర్ వచ్చిన ఆయనను మండలంలోని వడ్లూరు, బేగంపేట గ్రామానికి చెందిన బీజేపీ శ్రేణులు శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుస్తకాలు,పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు బుర్ర మల్లేశం,బీజేవైఎం మండల కార్యదర్శి గంప రవికుమార్ గుప్తా,బుర్ర క్రాంతి కుమార్, వెంకట్ రెడ్డి,అమర్ నాథ్, శ్రీకాంత్,అనిల్,రవి,ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గాయపడ్డ యువకుడికి వి.వి.ఆర్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం

## దాతలు ముందుకు వచ్చి సహయం అందించాలి
## కాంగ్రెస్ యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీ నగర్ లో నివసించే సయ్యద్ అమీర్ ప్రమాదవశాత్తు ఇటీవల బిల్డింగ్ పై నుండి జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు.తీవ్ర గాయాలతో అమీర్ సూరారం లోని మల్లారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న యువజన కాంగ్రెస్ నాయకుడు ప్రవీణ్ రెడ్డి వి.వి.ఆర్ ఫౌండేషన్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం పది వేల రూపాయల(10,000/-రు) ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. బాధితుడిని ఆదుకోవాలని వి.ప్రవీణ్ రెడ్డి దాతలను సోషల్ మీడియా ద్వారా ప్రతి ఒక్కరూ సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రవీణ్ రెడ్డి పిలుపుకు స్పందించి మున్సిపల్ యువకులు నాని, ముజ్జు,వారి యువజన సంఘం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బాధితుడికి (15,000/-రు) ఆర్థిక



సహాయాన్ని అందజేశారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన యువకులను ప్రవీణ్ రెడ్డి అభినందించారు. యువకుడి పరిస్థితి చాలా సీరియస్ గా ఉందని దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ యువకులు అహ్మద్, జలీల్ , షాన్వాస్ , దిగంబర్ , అజ్జు , చిన్ను తదితరులు పాల్గొన్నారు.

# మినీ గురుకులాల్లో అడ్మిషన్లకు దరఖాస్తుల గడువు పెంపు

## జూలై 1 వరకు అవకాశం
## రీజినల్ కో ఆర్డినేటర్ టీ.సంపత్ కుమార్చ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లాలోని కౌడిపల్లి, మెదక్ గిరిజన సంక్షేమ మినీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ గడువు జులై ఒకటి వరకు పెంచినట్లు ఆ సంస్థ ప్రాంతీయ సమన్వయకర్త సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటవ తరగతిలో కొత్త అడ్మిషన్లు, రెండవ తరగతి నుండి 5 వ తరగతి వరకు పరిమిత సంఖ్యలో గల ఖాళీల కోసం సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని సూచించారు. మెదక్, కౌడిపల్లి మండలాలకు చెందిన గిరిజన బాలికలు జనన, కుల, ఆదాయ, స్టడీ సర్టిఫికెట్లు తీసుకొని ఆయా పాఠశాలల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సీబీఎస్ ఈ విధానంలో విద్యా బోధన ఉంటుందని, ఈ చక్కటి అవకాశాన్ని అందరూ



సద్వినియోగపర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఏఆర్ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసిన సిపి అనురాధ

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఏఆర్ కానిస్టేబుల్ పి. గురునానక్ ను సస్పెండ్ చేస్తూ శనివారం రోజున సిపి అనురాధ ఉత్తర్వులు జారీ చేసినట్లు పత్రికా ప్రకటన లో తెలిపారు.

పోలీస్ డిపార్ట్మెంట్ సీసీఏ రూల్స్ అతిక్రమించి క్రమశిక్షణ రహితంగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపణలు రాగా విచారణ జరిపిన తదనంతరం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసినట్లు ఆమె పత్రికా ప్రకటన లో తెలిపారు. పోలీస్ డిపార్ట్మెంట్లో క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. క్రమశిక్షణ రహితంగా విధులు నిర్వహించే అధికారులను సిబ్బందిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# కాటేస్తున్న కాలుష్యం..!

- పరిశ్రమ వ్యర్థాలతో భూగర్భ జలాలు కలుషితం
- విచ్చలవిడిగా రసాయన వ్యర్థ జలాలు విడుదల
- కాలుష్యంపై పోరాటానికి సిద్ధమైన కాజీపల్లి గ్రామం
- విషంగా మారుతున్న భూగర్భ జలాలు
- పనికి రాకుండా పోతున్న వ్యవసాయ క్షేత్రాలు
- పిసిబి అధికారులు తనిఖీలు చేసిన ఆగని వైనం
- కాలుష్యంతోనే పోరాటం చేస్తున్న పారిశ్రామిక ప్రజలు





జిన్నారం మేజర్ న్యూస్:పారిశ్రామిక వాడల్లో కొద్దిపాటి వర్షం కురిస్తే చాలు రసాయన వ్యర్థ జలాలు చెరువు కుంటలలో,కాలువలలో విడుదల యదేచ్చగా కొనసాగిస్తున్నారు.తమను అడిగే నాధుడే లేరని పరిశ్రమ యాజమాన్యాలు రెచ్చిపోతున్నారు.ఉమ్మడి జిన్నారం,గుమ్మడిదల మండలాలలోని గడ్డపోతారం, కాజీపల్లి,బొల్లారం, బొంతపల్లి, గుమ్మడిదల పారిశ్రామిక వాడల్లో కొన్ని వందల సంఖ్యలో రసాయన పరిశ్రమలు ఉన్నాయి.ఈ పరిశ్రమలు తమ ఇష్టా రీతిన వేస్టేజీ అయినా రసాయన వ్యర్థ జలాలను గుట్టు చప్పుడు కాకుండా చెరువు కుంటలలో, ప్రధాన కాలువలలో, జనావాసాలు బహిరంగ ప్రదేశాల్లోకి విడుదల చేయడం పరిపాటిగా పెట్టుకున్నారు.ఈ క్రమంలో పారిశ్రామిక వాడకు చెందిన ప్రజలు పరిశ్రమలో అవలంబిస్తున్న విధానంపై తీవ్రంగా ధ్వజమెత్తారు.ఈ మేరకు వర్షం ముసుగులో జోరుగా రసాయన వ్యర్థ జలాలను బహిరంగ ప్రదేశాల్లోకి వదులుతుండడంపై పలుమార్లు పిసిబి అధికారులకు స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసిన దాఖలాలు కూడా ఉన్నాయి. పరిశ్రమల ఔట్లెట్ల నుంచి వర్షం ముసుగులో ఈ తతంగాన్ని ఎప్పటికప్పుడు కొనసాగిస్తూ వచ్చారు.దీంతో సమీపంలోని గ్రామాల ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురై అనారోగ్యం బారిన పడుతున్నారు. కాజిపల్లి పారిశ్రామిక వాడలో స్థానిక ప్రజలు మాకు పరిశ్రమలే వద్దు అంటూ ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు అయినా పరిశ్రమలు సాయంత్రం అయిందంటే చాలు విచ్చలవిడిగా వ్యర్ధా జలాలను విడుదల చేస్తూ ప్రజల అనారోగ్యానికి కారణం అవుతున్నాయి పరిశ్రమలు ఈ క్రమంలో గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి గడ్డపోతారం,కాజిపల్లి పారిశ్రామిక వాడలోని ఆరోర్ లైఫ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్,లూసెంట్ డ్రగ్స్ ,వివిన్, ఎస్ఎంఎస్,తదితర పరిశ్రమలు యదేచ్చగా రసాయన వ్యర్థ జలాలను విడుదల చేయడంపై స్థానికులు తీవ్రంగా ధ్వజమెత్తారు.దీంతో పిసిబి అధికారులకు ఫిర్యాదు చేసిన మరుక్షణమే పిసిబి అధికారి కుమార్ పాటక్ కిందిస్థాయి సిబ్బందితో హుటాహుటిన తనిఖీలు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు.పర్యావరణ శాస్త్రవేత్తలు సైతం పర్యటించి శాంపిల్స్ సేకరిస్తున్న కనీస భయభ్రాంతులను లేకుండా ఫ్యాక్టరీ యజమాన్యాలు యదేచ్చగా చెరువులు, కుంటలోకి, బహిరంగ ప్రదేశాల్లోకి రసాయన వ్యర్ధా జలాలను విడుదల చేస్తుండడం విశేషం.ఇదే విధంగా సమస్య కొనసాగితే మానవ మనుగాడ భారం అవుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బాధ్యులైన పరిశ్రమలపై విచారణ జరిపి తగువిధంగా కఠిన చర్యలు తీసుకోవాలని పిసిబి అధికారులను పారిశ్రామిక వాడ ప్రజలు కోరుతున్నారు.కాలుష్యంపై కాజిపల్లి గ్రామస్తుల కన్నెర్ర జిన్నారం మండలంలోని కాజిపల్లి గ్రామం కాలుష్య వలయంగా మారుతుందని గ్రామస్తులు ఆక్రందనలు మొదలుపెట్టారు.గ్రామానికి చెందిన ఓ యువకుడు ముందుకు వచ్చి గ్రామస్తులను కాలుష్యంపై పోరాడేందుకు సిద్ధం చేస్తున్నాడు. గడపగడపకి వెళ్లి కాలుష్యం వల్ల కలుగుతున్న నష్టాలను వివరించి భవిష్యత్తు అంధకారమయంగా మారకుండా ఉండాలంటే పోరాటం చేయాలని చైతన్యం చేస్తున్నాడు. గ్రామానికి చెందిన దండే రమాకాంత్ కాలుష్య రక్కసిని రూపుమాపేందుకు ఇప్పటికే జాయింట్ యాక్షన్ కమిటీని సిద్ధం చేశాడు. భూగర్భ జలాలు వ్యవసాయ క్షేత్రాలు రాను రాను కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు కళ్ళు తెరిచి గ్రామాన్ని కాపాడాలని కాలుష్యాన్ని నివారించాలని డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్ తరాలను రక్షించుకోవాలంటే కాలుష్యాన్ని నివారించాలని ఇందుకోసం ఉద్యమం సరైన బాటని ముందుకు సాగుతున్నారు.








# ప్రజాపాలన కేంద్రాలను ఉపయోగించుకోవాలి

## – జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు



ఎన్నికల కోడ్ సందర్భంగా నిలిపివేసిన ప్రజా పాలన సేవా కేంద్రాలు పునః ప్రారంభించినట్లు అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు తెలిపారు.శనివారం మెదక్ జిల్లాచేగుంట ఎంపీడీవో కార్యాలయంలో గల ప్రజా పాలన సేవా కేంద్రాలను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆగిపోయిన ప్రజాపాలన కేంద్రాలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రజాపాలన కేంద్రాలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాలలో ఉన్న సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు.ఈ ప్రజా పాలన సేవా కేంద్రాలలో గతంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులలో తప్పొప్పులు ఉన్నట్లయితే ఈ సేవా కేంద్రాల ద్వారా సరిదిద్దుకోవాలనితెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట చేగుంట మండల అభివృద్ధి అధికారి తదితరులు పాల్గొన్నారు



# గ్రూప్-1మెయిన్స్ అభ్యర్థులకు ఉచిత గైడెన్స్..



బెజ్జంకి,సూర్యన్యూస్: గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు రాసే అభ్యర్థుల కొరకు జనరల్ ఎస్సే వివిధ పేపర్లకు ప్రశ్నలు రూపొందించి జవాబులు అభ్యర్థులచే రాయించి సరిచేసే(రైటింగ్ ప్రాక్టీస్ ప్రోగ్రాం) కార్యక్రమాన్ని సివిల్స్ మెంటార్, ప్రభుత్వ ఉపాధ్యాయులు నారోజు శంకరాచారి ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నందున.ఆసక్తి గల అభ్యర్థులు వినియోగించుకోవాలని శంకరాచారి శనివారం ఒక ప్రకటనలో సూచించారు. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్. 9441808065

# పోలీస్ అధికారులు ఫిర్యాదుదారులతో ఓపికతో మాట్లాడాలి

● జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి వెల్లడి ● జిల్లాలో పనిచేస్తున్న పోలీస్ అధికారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించిన ఎస్పీ నారాయణ రెడ్డి



.పరిచయ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్పీ నారాయణ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ,మేజర్ న్యూస్(జూన్ 22) ః పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేసేందుకు వచ్చే ఫిర్యాదు దారులతో ఓపికతో మాట్లాడాలని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలిపారు.శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్సులో హాలులో జిల్లాలో పనిచే స్తున్న పోలీస్ అధికారులతో ఆయన పరిచయ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ నారాయణ రెడ్డితో జిల్లాలో పనిచేస్తున్న సీఐలు,ఎస్ఐలు,ఇతర అధికారులు పరిచయం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించి, వారితో ఓపికతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ కు మంచి పేరు వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని ఆయన కోరారు.పోలీస్ స్టేషన్ ల పరిధిలలో సీసీటీవీలను ఏర్పాటుకు కృషి చేయాలనీ, జిల్లాలోని ముఖ్యమైన కూడలాల్లో సీసీటీవీ లు ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు.



.పరిచయ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ అధికారులు

రోడ్డు ఆక్సిడెంట్ లను, సైబర్ నేరాలను, ఆత్మహత్య కేసులను తగ్గించుటకు పోలీస్ అధికారులు అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.జిల్లాలో నమోదు అయినా కేసులలో కచ్చితంగా నిందితులకు శిక్ష పడే విధంగా పోలీస్ అధికారులు కేసులు ఇన్వెస్టిగేషన్ చేయాలని అన్నారు.ఫిర్యాదులు అందిన వెంటనే పోలీస్ అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేసి, అండగా ఉండాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి, వికారాబాద్ ,తాండూరు,పరిగి డీఎస్పీలు శ్రీనివాస్ రెడ్డి,బాలకృష్ణ రెడ్డి,కరుణసాగర్ రెడ్డి, జిల్లా వర్టికల్ ఇంచార్జ్ డీఎస్పీ జానయ్య,ఏఆర్ డీఎస్పీ వీరేష్,ఆర్ఐలు, తాండూరు టౌన్,వికారాబాద్ టౌన్ సీఐలు సంతోష్ కుమార్,నాగరాజు ,ధారూర్,మొమిన్‌పేట్,తాండూరు రూరల్,కొడంగల్,పరిగి సీఐలు రామకృష్ణ,ఆంజనేయులు,అశోక్,శ్రీధర్ రెడ్డి,శ్రీనివాస్,జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు,ఆర్ఎస్ఐలు,తదితరులు పాల్గొన్నారు..

# ప్రాజెక్టుకు పూర్వవైభం తీసుకువస్తాం

● ప్రాజెక్టు తూములను స్వయంగా పరిశీలించిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

యాలాల మేజర్ న్యూస్ (జూన్ 22)ః మండలం పరిధిలోని జుంటుపల్లి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయం అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. అనంతరం వికారాబాద్ జిల్లాలోనే రెండవ పెద్ద నీటిపారుదల ప్రాజెక్టు అభివృద్ధికి నోచుకోకపోవడంతో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ప్రాజెక్టులోకి దిగి ప్రాజెక్టు యొక్క తూమును పూర్తిగా పరిశీలించి తర్వాత అధికారులను పరిశీలించారు. ఎంపీ సూచనలతో అధికారులు ఒక అవగాహనకు వచ్చినట్లు తెలిపారు. తాండూరు ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సాధిస్తున్నారు ప్రాజెక్టు ఆధునికరణ కోసం కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ప్రత్యేక నిధులు తీసుకురావడం జరుగుతుందన్నారు. జుంటుపల్లి ప్రాజెక్టు మరమ్మత్తులు అంతకుముందే ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జుంటుపల్లి సాగునీటి ప్రాజెక్టును సందర్శించినట్లు తెలిపారు. తూముకు మరమ్మత్తులు చేయడంలో గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయని అన్నారు. కేవలం రూ.6లక్షలతో మరమ్మత్తులు పూర్తి చేసే అవకాశం ఉండి కూడా చేపట్టలేదన్నారు. దీంతో సుమారు 2500ఎకరాలకు సాగునీరు అందడం లేదన్నారు.ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.ఇందుకు ఎమ్మెల్యే కూడా స్పందించారని, నీటిపారుదల శాఖ ద్వారా మరమ్మత్తులు చేయిస్తామని చెప్పినట్లు ఎంపీ కొండా వెల్లడించారు. రెండు వారాలలో జుంటుపల్లి ప్రాజెక్టుకు మరమ్మత్తులు జరగవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రాజెక్టుపై కూడా దశలవారిగా పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.కుడి ఎడమ కాలువలు రెండు తూమ్ములు పూర్తిగా ధ్వంసం



తూమును పరిశీలిస్తున్న ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

అవడంతో అధికారులు తాత్కాలిక మరమతులు నిర్వహిస్తున్నారు. విషయంపై ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీ నిధుల నుంచి తూముల ఆధునీకరణ కోసం సొంత నిధులతో తాత్కాలిక మరమ్మతులు పూర్తి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. వర్షాకాలం రావడంతో ప్రాజెక్టు ఆయకట్టు కింద ప్రస్తుతం వెయ్యి ఎకరాలకు సాగు చేసుకోవడం కష్టం అన్నారు, రైతులు ఎవరు నష్టపోకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రాజెక్టు డిఈఈ క్రిష్టయ్య, ఏఈ నవీన్ కుమార్ యాలాల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్ నాగారం మల్లేశం. జిల్లా కార్యద్శి బంటారం.భద్రేశ్వర్, నాయకులు గాజుల శాంతుకుమార్, దోమ కృష్ణ, జిల్లా నాయకులు బొప్పి శ్రీహరి, అంతారం కిరణ్, బీజేపీ పట్టణ తాండూర్ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, పటేల్ విజయ్ కుమార్, జుంటుపల్లి నారాయణ రెడ్డి,విజయ్ కుమార్ రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సైన్స్ ఫెయిర్ కు

# మరికల్ విద్యార్థి ఎంపిక



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 22)ఃచౌడపూర్ మండల పరిధిలోని మారికల్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థి కొత్తపల్లి తండా గ్రామానికి చెందిన విశాల్ జాతీయ స్థాయి ఇన్స్పైర్ సైన్స్ కు ఎంపికయ్యాడు. పాఠశాలలో పనిచేసే జి.రవికుమార్ భౌతికశస్త్రం బోధించే ఉపాధ్యాయుని మార్గదర్శకత్వంలో ఆటోమాటిక్ సేఫ్టీ ఎలక్ట్రిక్ పోల్ అనే ప్రాజెక్టు జాతీయ స్థాయి కి ఎంపికవడం జరిగింది. ఐతే వర్షాకాలంలో ఎలక్ట్రిక్ పోల్ దగ్గర కరెంట్ షాక్ తో మనుషులు జంతువులు చని పోతుంటాయి దీనికి పరిష్కారంగా ఎలక్ట్రిక్ పోల్ వద్ద కాపర్ తీగను ఆర్డినో, ఐ ఆర్ సెన్సార్, ఇన్సులేటర్స్, బ్యాటరీ మొదలైన పరికరాలను అమర్చి వర్షం వర్షంవచ్చినపుడు ఎలక్ట్రిక్ పోల్ వద్ద షాక్ నుండి రక్షించే వ్యవస్థను కనుగొన్నారు. పాఠశాల విద్యార్థి జాతీయస్థాయికి ఎంపిక కావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సర్వమంగళ, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు ఉపాధ్యాయుడు రవికుమార్, విద్యార్థి విశాల్ ను అభినందించడం జరిగింది.

## మృతుడి అంత్యక్రియలకు

# ఎస్కేఆర్ ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

మర్పల్లి,మేజర్‌న్యూస్(జూన్22)ఃమర్పల్లి మండలంలోని గుండ్లమర్పల్లి గ్రామంలో బచ్చన్‌గారి బిచ్చయ్య మరణించాడు.అట్టి విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి బిచయ్య అంత్యక్రియలకు 5 వేల రూపాయలు పంపించగా స్థానిక నాయకులు గ్రామంలోని మృతుడి ఇంటికి వెళ్లి ఎస్ కే ఆర్ పంపిన నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలు చిన్నారులకు న్యూట్రీషియన్ ఫుడ్‌ను సక్రమంగా అందించాలి

● పోలెపల్లి ఎంపిటిసి దోనాదుల కుమార్



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 22): ఐసిడిఎస్ ద్వారా అందించే న్యూట్రీషియన్ ఫుడ్‌ను అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లంతా చిన్నారులకు సక్రమంగా పంపిణీ చేయాలని పోలెపల్లి ఎంపిటిసి దోనాదుల కుమార్ సూచించారు. చిన్నారుల్లో పాఠశాలలు, విద్యపట్ల మక్కువ పెంచేందుకు అంగన్‌వాడీ కేంద్రాలు దోహదం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈనెల 21న నిర్వహించిన ఆమనగల్లు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో అంగన్‌వాడీ కేంద్రాల పనితీరుపై ఎంపిటిసి దోనాదుల కుమార్ ప్రస్తావించడంతో శనివారం పోలెపల్లి, మాలెపల్లి గ్రామాలలో ఆరోగ్యలక్ష్మి కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎంపిటిసి కుమార్ ముఖ్య అతిథిగా హాజరై అన్నప్రాసనను లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు విధిగా సమయపాలన పాటించి ఐసిడిఎస్ ద్వారా గర్భిణీలు, బాలింతలు, కిషోరబాలికలు, చిన్నారులకు అందించే పౌష్టికాహారాన్ని నాణ్యతగా, సక్రమంగా సరఫరాగావించాలని సూచించారు. స్థానికంగా అంగన్‌వాడీ కేంద్రాలలో వసతుల కల్పన, సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాలెపల్లి (చెన్నంపల్లి) పంచాయతీ కార్యదర్శి ఇందిర, పోలెపల్లి కార్యదర్శి దేవేందర్, ఆయా గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు కసిరెడ్డి అలివేలమ్మ, రాములమ్మ, ఆయాలు, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో ప్రభుత్వ స్థలాలను కాపాడాలి

● కార్పొరేటర్ బుర్ర సాయిసాగర్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 22) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని అన్ని ప్రభుత్వ స్థలాలను కాపాడాలని గండిపేట్ మండల తహాశీల్దార్ శ్రీనివాస్‌రెడిని కార్పొరేటర్ బుర్ర సాయిసాగర్‌గౌడ్ కోరారు. ఈ మేరకు శనివారం ఆయన తహశీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని వందలాది ఎకరాల ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతమైపోయాయన్నారు. దీనిలో ముఖ్యంగా బండ్లగూడలోని 9 సర్వే నెంబర్‌లో సుమారు 17 ఎకరాల ప్రభుత్వ స్థలం కబ్జాకు గురైందన్నారు. సర్వే నెంబర్ 9 లోని ప్రభుత్వ స్థలాన్ని సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని తహశీల్దార్‌ను కోరామని వెల్లడించారు. ఇలాంటి ప్రభుత్వ స్థలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వెల్లడించారు. ప్రభుత్వ స్థలాలను కాపాడుకోవడం వల్ల భావితరాలకు అందించిన వారమవుతామని వెల్లడించారు.

# డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితం నాశనం చేసుకోవద్దు

ఏసిపి లక్ష్మీకాంత్‌రెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్14):

యువత డ్రగ్స్‌కు అలవాటుపడి జీవితం నాశనం చేసుకోవద్దని మహేశ్వరం ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మెహబ్బాత్ నగర్ గ్రామంలో భాష బ్లూమ్ స్కూల్‌లో డ్రగ్స్ సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి లక్ష్మీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుత రోజులలో విద్యార్థిని విద్యార్థులు డ్రగ్స్ మహమ్మారి మత్తులో పడి వారి యొక్క జీవితాలను కోల్పోతున్నారు అని అన్నారు. ఇంటర్నెట్ గేమ్స్ పట్ల ఆసక్తి పెంచుకొని ఆన్లైన్ గేమ్స్ ఆడటం ద్వారా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు డబ్బులను కోల్పోవడం జరుగుతుందని అని, విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తూ చెడు అలవాట్లకు గురికాకుండా ఇంట్లో కుటుంబ సభ్యులకు బంధుమిత్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మంచి మార్గంలో నడిచి మంచిగా చదువుకోవాలని తల్లిదండ్రులకు మరియు పాఠశాల,కు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోసిఐ వెంకటేశ్వర్లు బాష్యం స్కూల్ ప్రిన్సిపల్ ,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు స్వయం ఉపాధియే లక్ష్యంగా సేవా భారతి సేవలు

● సేవా భారతి సేవలు విశ్వవ్యాపితం ● సేవా భారతి సేవలు శ్లాఘనీయం ● సేవా భారతి ఆధ్వర్యంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 22): ప్రముఖ ఎన్జీవో సేవా భారతి ఆధ్వర్యంలో ఎస్పీఎంసీఐఎల్ కంపెనీ సీఎస్సార్ ఆర్థిక సహాయంతో మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలే లక్ష్యంగా జిల్లాలోని బోయినపల్లి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో జీడీఏ(జనరల్ డ్యూటీ అసిస్టెంట్) విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుకలు మౌలాలిలోని వాత్సల్య సింధు లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ హైదరాబాద్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీకర ప్రధాన్ ముఖ్య అతిథిగా, న్యూఢిల్లీ రాష్ట్రీయ సేవా భారతి అధ్యక్షులు పన్నా లాల్ జి ఆత్మీయ అతిథిగా, స్కిల్ డెవలప్మెంట్ సీఈఓ ఆశిష్ జైన్ జీ గౌరవ అతిథిగా, తెలంగాణ సేవాభారతి అధ్యక్షులు దుర్గా రెడ్డి, సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ హైదరాబాద్ జనరల్ మేనేజర్ దుర్గ ప్రసాద్ ఆచంట హాజరై, అర్హత సాధించిన విద్యార్థినులకు పట్టాలు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ హైదరాబాద్, చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీకర ప్రధాన్ మాట్లాడుతూ... గత రెండు సంవత్సరాలు గా సేవా భారతి కి సీఎస్సార్ ఆర్థిక సహాయం చేస్తున్నామని, ఈ సంస్థ శిక్షణలో నే కాకుండా అనేక ఆసుపత్రులను సంప్రదించి విద్యార్థినుల ప్లేస్మెంట్ లో కూడా వారు చేస్తున్న కృషిని అభినందిస్తున్నానని అన్నారు. గౌరవ అతిథి గా హాజరైన ఆశిష్ జైన్ జీ మాట్లాడుతూ... స్కిల్ డెవలప్మెంట్ అనేది చాలా ముఖ్యమని ఇది నిరంతర ప్రక్రియ అని మరియు ముఖ్యంగా సమాజంలో అందరిని వారి వారి అభిరుచికి అనుగుణంగా ప్రోత్సాహం అందించాలని అన్నారు, ఈ సందర్భంగా ఒక అమ్మాయి గురించి బ్రిటిష్ హాస్పిటల్ వారు చెప్పిన విధంగా మొత్తం ఆపరేషన్ థియేటర్ లో స్టెరిలైజ్ చెయ్యటంలో తన స్కిల్ గురించి కొనియాడారు. ఈ సందర్భంగా మీరు ఈ ప్రస్థానంలో ఒక పేషెంటుకే కాకుండా ఒక ఫామిలీ కి తోడుగా ఉంటారని, ఇది చాలా విశిష్టమైన అవకాశమని ఇంకా అడ్వాన్స్ కోర్స్ చేస్తూ కెరీర్ లో ఎదగాలని ఆశిష్ జీ విద్యార్థినులతో అన్నారు. ఈ సందర్భంగా వారు సేవాభారతి సేవలను అభినందిస్తూ ఈ రంగంలో ఇంకా పెద్ద ఎత్తున సేవలను అందించాల్సిన అవసరం వుంది అని అది సేవాభారతి లాంటి సంస్థల ద్వారా మాత్రామే సాధ్యమవుతుందని అన్నారు. సేవా భారతి సంస్థ ప్రతినిధులను ఈ సందర్భంగా అభినందిస్తున్నాను అన్నారు. ఆత్మీయ అతిథిగా హాజరైన న్యూఢిల్లీ రాష్ట్రీయ సేవా భారతి అధ్యక్షులు పన్నాలాల్ జీ మాట్లాడుతూ... ఈ కోర్స్ లో శిక్షణ ద్వారా ఉద్యోగము తో పాటు సేవకు కూడా అవకాశం ఉంటుంది అని, మీరు నివసిస్తున్న బస్తీలలో మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో డాక్టర్స్ మరియు సేవాభారతి తో కలిసి సేవలు అందించడం ద్వారా వ్యక్తిగతంగా ట్రైనింగ్ మరియు సమాజానికి, దేశానికి సేవా చేసినవారు అవుతారని తద్వారా మానసిక వ్యక్తిత్వం పెరిగి ఉల్లాసంగా ఉంటారని అన్నారు.



ఈ సందర్భంగా ఈ రంగంలో సేవలందించిన విశిష్ట వ్యక్తుల గురించి ప్రస్తావించారు. సేవా భారతి తెలంగాణ టీమ్ ను ప్రత్యేకంగా అభినందించారు. దుర్గారెడ్డి మాట్లాడుతూ... మానవ సేవే మాధవ సేవ అని, బడుగు బలహీన వర్గాల వారికి సేవ అందించడమే తెలంగాణా సేవాభారతి యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఈ రోజు 90 మంది మహిళలకు స్వయం సహాయక ఉపాధి కల్పించే విధంగా శిక్షణ ముగించి వారందరికీ సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. సేవా భారతి డైరెక్టర్ (వైద్యం, స్కిల్ డెవలప్మెంట్) కుల్దీప్ సక్సేనా మాట్లాడుతూ... ఈ జీడీఏ ప్రోగ్రామ్ ద్వారా వీరు నర్సింగ్ అసిస్టెంట్స్ గా అనేక కార్పొరేట్ ఆసుపత్రులలో విలువలతో కూడిన వైద్య సేవలు అందించటంలో ప్రత్యేక శిక్షణ పొందారని, దీనివలన వీరందరూ శిక్షణ అనంతరం వెంటనే ఉపాధి పొందడానికి ఉపయోగపడిందని, అనేక కార్పొరేట్ హాస్పిటల్స్ మరియు హోంకేర్ సర్వీసెస్ కంపెనీలు ఈ సంస్థను సంప్రదిస్తున్నామని, ఇప్పటికే సుమారు 550 మంది మహిళలు ఉపాధి పొందారని అన్నారు. సేవా భారతి నిరుపేదల కోసం 'వైద్య' పరంగా రెండు ఆసుపత్రులు, బస్తీలలో మెడికల్ క్యాంపులు, 'విద్య' పరంగా 15 హాస్టల్స్, 4 స్కూల్స్, ట్యూషన్ సెంటర్స్, 'సామాజిక, స్వాలంభన' లో భాగంగా కుట్టు, ఎంబ్రాయిడరీ,ఏసీ,టివి,వాషింగ్ మెషిన్, రేపర్స్, ఆర్మీ మరియు పోలీస్ ట్రైనింగ్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్, అభ్యాసికాలు మరియు ఇతర కార్యక్రమాలతో సమాజంలో అట్టడుగు వర్గాల వారికి నిరుపేదలకు అనేక సేవలు సేవా భారతి సంస్థ అందిస్తోంది అని ప్రధాన కార్యదర్శి శ్రీ రామ మూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి ప్రతినిధులు విద్యార్థినులు, వారి తల్లితండ్రులు, మహిళలు, సంస్థ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.



# పొడిచెత్త తడిచెత్త వేరు చేసి కంపోస్ట్ ఎరువుల తయారి పట్ల ప్రజలకు అవగాహణ కల్పించే విధంగా కృషి

● పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూన్ 22) : మున్సిపాలిటీ తడి పొడి చెత్తను వేరు చేసి వాటిద్వారా ఎరువుల తయారు చేయడం, ఎస్‌టిపిల ద్వారా మురుగు నీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి తెలిపారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ఇన్ఫోసిస్ క్యాంపస్‌లో తడి చెత్త పోడి చెత్తలను వేరు చేసి వాటి ద్వారా కంపోస్ట్ ఎరువల తయారి, ఎస్‌టిపిల ద్వారా మురుగు నీటిని శుద్ధి చేసి ఇట్టి నీటిని చెట్లకు పట్టే విధానాన్ని శనివారం కౌన్సిల్ సభ్యులతో కలసి పరిశీలించి, నిర్వాహన తీరును తెలుసుకున్నారు. ఇన్ఫోసిస్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన చెత్త ద్వారా ఎరువుల తయారి పట్ల ప్రజలలో అవగాహణ కల్పించడంతో పాటు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్,



ఇన్ఫోసిస్‌లో చెత్త ద్వారా ఎరువులు తయారిని పరిశీలిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు.



ఇన్ఫోసిస్‌లో చెత్త ద్వారా ఎరువులు తయారి, ఎస్‌టిపి నిర్వాణను పరశీలించిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు

కమిషనర్ వేమన్ రెడ్డి, కౌన్సిలర్లు గొంగళ్ళ మహేష్, నర్రి ధనలక్ష్మీ కాశయ్య, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, ఆకిటి శైలజ బాల్‌రెడ్డి, మెట్టు బాల్‌రెడ్డి, బాలగోని వెంకటేష్ గౌడ్, నల్లవెల్లి లక్ష్మీ శేఖర్, సుర్వి రవీందర్, సామల శ్రీలత బుచ్చిరెడ్డి, మోటుపల్లి పోచమ్మ, సుర్వి సుధాలక్ష్మీ శ్రీనివాస్, బద్దం మమత రాణి, కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, దాసరి శంకర్, శానీటరి ఇన్స్‌ఫెక్టర్ వాణి, మున్సిపాలిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య సహకార సంఘం నూతన గ్రామ కమిటీ ఎన్నిక



మత్స్య సహకార సంఘం నూతన కమిటీ

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 22):కుల్కచర్ల గ్రామ మత్స్య సహకార సంఘం నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. సంఘం అధ్యక్షునిగా కాటన్ పల్లి అంజిలయ్య, ఉపాధ్యక్షుడిగా శావుకు చేన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా నర్సింలు, కమిటీ సభ్యులు గా జెల్ల వెంకటయ్య, చాపల మల్లయ్య, పేర్కంపల్లి మొగులయ్య, గండీ సిద్దయ్య, పగిడ్యల లక్ష్మి, కొడిగా రాములమ్మ ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ...మత్స్య సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

# బషీరాబాద్ తై బజార్ వారం వారి కూరగాయల సంత వేలం 26కు వాయిదా

● పంచాయతీ కార్యదర్శి కె.జయకర్



బషీరాబాద్,మేజర్‌న్యూస్( జూన్ 22):బషీరాబాద్ 2024-25 ఆర్థిక సంవత్సరమునకు బషీరాబాద్ గ్రామ పంచాయతి యొక్క తై బజార్ (వారం వారి కూరగాయల సంత )బహిరంగ వేలమును శనివారం రోజున ఉదయం 11:00 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు నిర్వహించినప్పటి వేలం పాటలో ఎవరు పాల్గొనక పోవడంతో వేలం పాటను ఈనెల 26వ తేదికి వాయిదా వేస్తున్న పంచాయతీ కార్యదర్శి కె.జయకర్ తెలిపారు.

# గ్రామలలో మంచినీటి సమస్య లేకుండా చూడాలి

● ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో

బెన్నూర్ గ్రామంలో బోర్ మోటార్ ప్రారంభం



యాలాల మేజర్ న్యూస్ (జూన్ 22): పరిధిలోని బెన్నూర్ గ్రామంలోని హరిజన వార్డులో గత కాలంగా మంచినీటి సమస్య ఉన్న విషయం గ్రామ నాయకుల ద్వారా తెలుసుకున్న తాండూరు శాసన సభ్యులు మనోహర్ రెడ్డి ఎస్డిఎఫ్ (ఎస్‌డిఎఫ్) నిధుల ద్వారా నూతన బోర్ ను వేయించారు. ప్రతి గ్రామంలో మంచినీటి ఎద్దడి లేకుండా చేస్తానని ఇచ్చిన హామీ ప్రకారంగా తక్షణమే సంబంధిత అధికారుల ద్వారా సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి హర్షం వ్యక్తం చేసిన బెన్నూర్ గ్రామస్తులు,నాయకులు బుయ్యాని మనోహర్ రెడ్డి కృతజ్ఞతలు వికాస్ జోషి గ్రామస్తులు తెలిపారు.

# వ్యక్తి అదృశ్యం కేసు నమోదు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 22):ఇంట్లో నుండి వెల్లిన వ్యక్తి అదృశ్యం అయిన సంఘటన శనివారం కుల్కచర్ల మండల పోలీస్ స్టేషన్ లో చోటుచేసుకుంది. ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన రేనీ కృష్ణయ్య (35) ఆటో డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తుండే వాడు కాగా శుక్రవారం ఇంట్లో నుండి బయటకి వెల్లిన కృష్ణయ్య ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధువులు, స్నేహితుల దగ్గర వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీస్ లు దర్యాప్తు చేస్తున్నారు.

# అన్ని దానాల కన్నా విద్యాదానం గొప్పది

## –ఎమ్మెల్యే చింతా ప్రభాకర్




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : వెల్టూరు గ్రామంలో మూడు పాఠశాలలకు దాత వేదాంతం సుబ్బారావు సహకారంతో ఈరోజు శనివారం నాడు నోటు పుస్తకాలు బ్యాగులు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పదని దానికి వేదాంతం సుబ్బారావు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. నేటి బాలలే రేపటి దేశ పౌరులని నేటి యువత చదువులో ముందు ఉండడమే కాక ఆటల్లో కూడా రానిస్తున్నారు. ఈ కార్యక్రమం చేపట్టినందుకు దాత సుబ్బారావును ప్రశంసించడం జరిగింది. ఇలాంటి దాతలు మరికొందరు ముందుకు రావాలని అలాంటప్పుడు విద్యార్థులు కూడా చదులో ప్రతిభ కనబరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యాదమ్మ కృష్ణయ్య, పిఎసి చైర్మన్ రత్నాకర్ రెడ్డి, తెలంగాణ మైనారిటీ చైర్మన్ ఉబేదుల్లా కోత్వా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి, మాజీ గ్రామ సర్పంచ్ లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మాజీ గ్రామ పిఎసి చైర్మన్ రాజు, యోగక్షేమ వాహమ్మహం ఫౌండేషన్ వారణాసి కృష్ణమూర్తి, ఎక్స్ ఎంపీటీసీ పాండు, మాజీ విద్యా కమిటీ చైర్మన్, మల్లేశం కృష్ణ అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ వినోద స్వప్న మండల విద్యాధికారి శంకర్, మాజీ మండల విద్యాధికారి డి అంజయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుబ్య నాయక్, ఇక్బాల్, మల్లేశం మల్లికార్జున్ టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు చోటు మియా దేవయ్య, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# 25న ఇసుక వేలం



మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : మండల కేంద్రము శివారులో అక్రమంగా డంపు చేసిన ఇసుకను స్థానిక ఎస్సై పరశురాం సీజ్ చేయగా శనివారం రెవెన్యూ అధికారులకు అప్పగించారు . ఈ సందర్భంగా తహసిల్దార్ గోవర్ధన్ మాట్లాడుతూ సీజ్ చేయబడిన ఇసుకను ఈనెల 25 ఉదయం 11 గంటలకు వేలం పాట నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# రెవిన్యూ అధికారులు సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; క్షేత్రస్థాయిలో తాసిల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా పరిశీలించిన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా చేగుంట,చిన్న శంకరంపేట తాసిల్దార్ కార్యాలయాలను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆకస్మికంగా పరిశీలించారు. చేగుంట తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్,డి.టి విధులకు హాజరు కాలేదని సిబ్బంది ద్వారా తెలుసుకొని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగారెవిన్యూ అధికారులకు సిబ్బందికి తగు సూచనలు చేస్తూ సమయపాలన,విధుల యందు క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు.చిన్న శంకరంపేట తాసిల్దార్ కార్యాలయం పరిశీలించగా అధికారులు సిబ్బంది అందరూ విధులు క్రమశిక్షణగా నిర్వహించడంతో వారిని అభినందించారు. తాసిల్దార్ కార్యాలయం ద్వారా ప్రజలకు సేవలు అందించాలని చెప్పారు

# కాళ్లకల్ దత్తాత్రేయ (ఆశ్రామం) దేవాలయం స్వామి వారికి

## మాజీ సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షుడు నత్తి మల్లేష్ ప్రత్యేక పూజలు




తూప్రాన్ మేజర్ న్యూస : మనోరహాబాద్ మండలం పౌర్ణమి సందర్భంగా కాళ్లకల్ పట్టణ శివారులో గల దత్తాత్రేయ (ఆశ్రామం)దేవాలయంలో స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా స్వామి వారి భక్తుడు హైరాబాద్ నివాసి శ్యామ్ యాదవ్ గారు అన్నదానం నిర్వహించారు, ఈ పూజా కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు, కాళ్లకల్ సర్పంచ్ నత్తి మల్లేష అభిషేకాలు, అర్చనలు,ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా స్వామి వారి భక్తుడు హైరాబాద్ నివాసి శ్యామ్ యాదవ్ గారు అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో అరుణ్ ,నర్సింగ్ రావు, కనిగిరి సుదర్శన్, డీఎస్ రాజు, టెంట్ హౌజ్ సుధాకర్ ,ఉట్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

# మానసిక శారీరక ఆరోగ్యానికి దోహదం చేస్తుంది యోగ

## శ్రీ వివేకానంద పాఠశాలలో యోగ డే




రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్; మండలంలోని రాయి కోడ్ జంమ్గి చౌరస్తా గల శ్రీ వివేకానంద పాఠశాలలో నేషనల్ యోగ డే ను శుక్రవారం నాడు ఘనంగా జరుపుకున్నారు కరస్పాండెంట్ పట్లోళ్ల విట్టల్,మాట్లాడుతూ యోగా గురించి యోగ చేయడం ఆరోగ్యానికి ఎంతో మంచిదియోగా చేయడం ద్వారా ప్రశాంతత ఉండటం మానసిక ఒత్తిళ్లకు దూరంచేయడంలో యోగ చాలా ఉపయోగపడుతుందన్నారు బాల వ్యాయామం పిఈటి ఉపాధ్యాయుడు అంజయ్య ఆధ్వర్యంలో బాలికల , వజ్రాసనం బట్టర్ ఫ్లై ఆసనం , వృక్షాసనం,శీర్షాసనం వంటి ఆసనాలు వేయించారు ఈయొక్క కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీ,లిన పాఠశాల బృందం పాల్గొన్నారు

# వాణిజ్య దుకాణాల వేలం వాయిదా

బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గ్రామ పంచాయతీ వాణిజ్య సముదాయాల బహిరంగ వేలం అధికారులు వాయిదా వేశారు.ఒక్కొక్క దుకాణ సముదాయానికి పంచాయతీ అధికారులు రూ.10,500లు గా నిర్ణయించడంతో వేలం పాటలో నిర్ణయించిన ధరకు వ్యాపారస్తులు ఎవరు ముందుకు రాకపోవడంతో వాయిదా వేస్తున్నట్లు అధికారులు శుక్రవారం ప్రకటించారు.సూపరిండెంట్ అంజయ్య,ఎంపీఓ విష్ణువర్ధన్, పంచాయతీ కార్యదర్శి ప్రణీత్ రెడ్డి,కారోబర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.